శ్రీ

విసనకర్ర శతకము

(హాస్య రస భరితము.)

హరి బ్రహ్మేశ్వర ప్రణీత

(ఒక్క గంటలో వ్రాయ

Published by

G. S N. RAMA MURT

GUNTUR.

దేశాభిమాని ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడెను,

గుంటూరు.

1000 ప్రతులు.

0-3-0. [*All rights reserved.*

గీ॥ శ్రీపదంబనన్ను చేర్చి కొట్టకొనుచు
వేడ్కఁ గొద్దివార్యుజాతు మహాహా
తప్పులున్న యెడల తప్పుదిద్దుమా
విశ్వదాభిరామ వినరవేమ॥

విషయసూచిక—

క్ర		
1	దేవా[illegible]గ్రహములు	1
2	దే[illegible]ములు	3
3	పూ[illegible]కంప	6
4	నవీన జన[illegible]కంప	8
5	దేహో[illegible]గములు	11
6	గుస్తులు	12
7	పరికరములు	16
8	ఆత్మబంధువులు	18
9	మటములు	21
10	నా[illegible]ములు	23
11	స్నేహితులు	25
12	[illegible]బంధువులు	27
13	అధికారులు	29
14	అ[illegible]రములు	30
15	ఉపశాంతి	31
16	సమాప్తి	31

విసనకర్ర శతకము.

ప్రథమ భాగము.

దైవ ప్రార్థనలు.

—♦ శారద ♦—

ఏమి శారదాంబ! ఎలమితో మా నాల్క
పై వసించెదేని పద్యములను
వ్రాయువారమమ్మ హాయినవ్వుజనింప
విశ్వదాభిరామ విసనకర్ర

—♦ పార్వతీ దేవి ♦—

తల్లి పార్వతమ్మ దయతోడ జూచిన
యితర దైవములకు నతులవేల
తల్లి స్తన్యమున్న దాయిపాలు ముచ్చటా ॥వి॥

—♦ గణపతి ♦—

గణపతయ్య మాకు కలిగింప కష్టాలు

మిమ్ము గన్న తల్లి మమ్ము గాచు
ఆవు తోడ దూడ యరుగదా విఘ్నేశ॥వి॥ 3

—♦ లక్ష్మి ♦—

మొదలు నిన్ను బిలువ మొగమాటమగునంచు
మువ్వురైన విదప ముచ్చటగను
పిలదినాము గాని బిర బిర గావమ్మ॥వి॥ 4

—♦ బ్రహ్మ ♦—

ఆలయంబు లేదు హరుశాపమున నీక
టంచు చింత పడకుమయ్య నలువ
కలియుగానఁ గలదు ఘనబ్రహ్మమత మొందు॥వి॥ 5

—♦ శివుడు ♦—

గంగ నెత్తిమీద కలదంచు గర్వింతె
పార్వతమ్మ యింటఁ బరఁగుచుండి
జప తపాల ఫలము జంట భార్యలటోయి॥వి॥ 6

—♦ విష్ణు ♦—

లచ్చి మగడవంచు బిచ్చంబు వేడెద

మేమి యిచ్చ్వాడ వోమురారి
యిచ్చు వరమ్ముతోడ హెచ్చు నీపై భక్తి॥వి॥ 7

—• లక్ష్మీనృసింహస్వామి •—

స్వర్ణకశిపు పట్టి ప్రహ్లాదు కథ చెవు
లార విన్నము లక్ష్మీనారసింహ
భక్తి నిన్ను గొలువ వరము[illegible]॥వి॥ 8

—• శ్రీ వెంకటేశ్వరులు •—

కలియుగాన నీవె ఘన దైవమనుమాట
నిజము తెలుపవలయు సుజన వరద
ఎంత ధనము నిత్తొ గంటు వేసెదమిప్డె॥వి॥ 9

—* ద్వితీయభాగము *—

దేశప్రార్థనలు.

—• భరతమాత •—

దేశమాతలందు దీనాన నవుగాక

పరువు నిల్పుకొమ్మ భరతమాత
శిరియులేమి యెపుడు చీకటి వెన్నెలల్ ॥వి॥ 10

గాంధితిలకు బోలు ఘనమైన సుతులెల్ల
నిన్ను గొలుచుచుంట నెన్నికొనుచు
గరువమూనుమమ్మ భారతీ తల్లిరో॥వి॥ 11

భరత[illegible] భగ్నమైనయపుడు
సోమనాథపురము దోచ్చునపుడు
మన తురుష్క ఘనుల మన్నించితివె తల్లి॥వి॥ 12

ఏకమత్యమొక[illegible]మరి యుంటయెచాలు
నదె స్వరాజ్యసిద్ధియదె స్వతంత్రి
మని [illegible] సుతుల గానతిమ్మమ్మరో॥వి॥ 13

—• ఆంధ్రమాత •—

ఆంధ్రజాతి యెల్ల నల్లకల్లోలమై
యితర భాషలందు నిమిడియుంట
పాడిగాదు వలయు ప్రత్యేకరాష్ట్రంబు॥వి॥ 14

భాగతీయు నదను పరితేక్ష రాష్ట్రింబు
కలిగె పరిభుపులీ-తువలయు నికను
ఆంధ్రిసుతుల కట్టి యానందమెప్పుడో॥ వి॥ 15

— * గుంటూరు మండలము * —

పస్నులీయు వలను వలదంచు నెగిలితి
వింతగాన భయము గొంతు గాంతిక
ఎలుకపిల్లయొక్క బట్లు పట్టు [illegible] 16

— • కొండవీటి సీమ • —

రెడ్డిపరిభుప్రులంతు రే బవళ్లును లచ్చి
తాండవింపగను నభుంగన [illegible]
కొండవీను జూపకుండునా యికముండు॥వి॥ 17

— • గుంటూరు నగరము

గంటిపడేలు చాలు గుంటూరు నీరంబు
వీరిని గొరిలుచాను వీరుడనుచు
గొప్ప పేరుగంటి గుంటూరు నగరమూ॥వి॥ 18

—✻ తృతీయభాగము ✻—

పూ ర్వ జ న ప్ర శం స.

పూర్వకవుల నెల్ల పొగడంగవలెనయ్య
తిరిగి రారికెన్ని తిట్లకైన
స్వర్గమందువారు చక్కగా నున్నారు॥వి॥ 19

య భ ట్టు ◆—

మొదటె [illegible] పద్యముదయించె నీ నోట
న నెడిమాట సత్యమగునొ కాదొ
చెప్ప వందనాలు విప్పింతు నన్నయా॥వి॥ 20

—◆ తి క్క న సో మ యా జి ◆—

తిక్కనార్యశైలియొక్క చక్కదనంబు
నొ[illegible]వ్వ ప్రజల కక్కజముగ
నొక్కమారువచ్చి యొక వందనముగొమ్మ॥వి॥ 21

—◆ కా ళి దా సు ◆—

కలియుగాన వేయి కాళిదాసులు బుట్టి

వందనాల వాగె యందికొనుట
కలిగె సందియంబు కాళిదాసా రమ్య॥వి॥ 22

— ♦ వా ల్మీ కి ♦ —

పుట్టలోన దూరి పుట్టెను గ్రంథంబు
వ్రాసినాడ వంట రామకథను
మరల వ్రాయరావె మతియొంకు వాల్మీకి॥వి॥ 23

— ♦ పో త న ♦ —

పోతనార్యుడట్టి పోకడ పోయినా
యుద్ధు చెప్పువారలవని లేరు
నుతి యొనర్పుడయ్య నోరూరు కొలదిని॥వి॥ 24

— ♦ మొ ల్ల ♦ —

కుమ్మరయ్య గన్న కూతురై తేనేమి
యాడుదైననేమి, యాంధ్రశైలి
వలయునన్న వారు వలయు మొల్లనెఱుంగ॥వి॥ 25

— ♦ అ ప్ప క వి ♦ —

అప్పకవిస్మరింపనయ్యరో మురుచుటా

యతఁడును తెలగాణ్యుఁడయ్యలార
పద్యములను వ్రాయ శక్తి గ్రంధము వ్రాసెవి

— చిన్నయసూరి —

బ్రాహ్మణాళికెల్ల బహు లజ్జ గలిగింప
వ్యాకరణము వ్రాసి వదిలె నహహా
శేత వైష్ణవుండు సాతాని చిన్నయ్య॥వి॥ 27

— చతుర్థ భాగము —

నవీన జన ప్రశంస.

— ప్రస్తుత కవులు —

బ్రతికియున్న కవులు పరమ దుర్మార్గులు
పైదకి తప్పులెల్ల వెలువరింతు
రెదురు రాకుఁడంచు పదివేల నతులిత్తు॥వి॥ 28

— పండితులు —

పద్యమల్లలేని పండితవర్గంబు

దోషము వెదుకనభిలాషతోఁడ
కష్టపడఁగ వలదు కట్టెదు వందనాల్॥వి॥ 29

—♦ స ర సు లు ♦—

అలుపు లేక మీరలడుగకున్నాగాని
యిట్లులిట్లులనుట యెట్టిదయ్యా
సరసులైన చదివి సంతోషమందుడీ॥వి॥ 30

—♦ సం పా ద కు లు ♦—

పొట్ట కూటికొఱకు పుట్టెను విద్యలు
మీకు మాకు జూడ లోక మొకటి
వ్రాయఁదలతురేని వ్రాయండి మంచియే॥వి॥ 31

—♦ తర్జుమా దారులు ♦—

తర్జుమాకు మీకు తగు జీతమిచ్చిరి
హెచ్చొనర్ప నేఁకిచ్చలేదు
పిచ్చిగ్రంథములకు హెచ్చు పేరిడకండీ॥వి॥ 32

—♦ పో లీ స య్యా గా రు ♦—

పోలీసయ్య జోలి పోవద్దు ఘన మెప్పు

డతని యూహ సుజనులవని తెరు
చదువు వానిలోన సందేహములు మెండు॥వి॥ 33

— చదువరులు —

యిచ్చ వచ్చినటులనేమేని చెప్పెడి
మూడణాల నిచ్చి ముందు కొనుడు
ద్రవ్యమిచ్చువారి దర్జాలు వేరయా॥వి॥ 34

— ప్రయాణికులు —

రైలుబండి నెక్కి పాలు పోకన మీరు
కొంటిరేని చదువుకొనుడు దీని
పద్యములను మీకు బడలిక యుండదు॥వి॥ 35

— విద్యార్థులు —

విద్యనభ్యసించు వేళ నీకొఱగాని
వెర్రి శతకములను వినకుఁడయ్య
పాఠముల పఠించి బాగుగా నుండుడీ॥వి॥ 36

—* పంచమ భాగము *—

దేహభాగములు.

—• చేతులు •—

చేయుపనులుమావి చిత్తగించుట దొరుల్
న్యాయమేమి యంచు నాయు చేతు
లూరకున్న చెడల నుండునా దేహంబు॥వి॥ 37

—• కాళ్ళు •—

దేహమెల్ల మోయు దీనులమా మేము
కదులబోమటంచు కాళ్ళు చెప్ప
గర్వభంగమదియె కడమ దేహమునకు॥వి॥ 38

—• కనులు •—

కనులు చూచుచున్న కలదు లోకంబెల్ల
కనులు మూసికొనిన కదులలేము
కనులు లేనివారు ఘనులెందటిలలేరు॥వి॥ 39

—• చెవులు •—

చెవులు విననివాడు చెవిటివాడనుచుందు

రతని తెలివి యుండదితరులకిల
చెవిటివాని కనులు చెవులంత పనిచేయు॥వి॥ 4

— ♦ నో రు ♦ —

తిండి తినుటకొకటి తిని త్రాగుటకు రెండు
నోరు చేయు కృషిని గౌరవింప
నితర యంగములను సెచ్చరింపవలదె॥వి॥ 41

— ♦ కొ ం డ నా ల్క ♦ —

కొండనాల్క యొకటియుండ వల్కంగనా
నద్దిలేక పలుక నలవికాదు
మూగవారి జూచి మఱుక్క నంటగఁరాదు॥వి॥ 42

— ♦ గో ళ్ళు ♦ —

గోళ్ళు పెంచుకొనిన గోకుట సులభంబు
దురద పుట్టునపుడు కరము సుఖము
పిరికివాళ్లు గోళ్లు పీకించుకుందురు॥వి॥ 43

— ♦ ము ఖ ము ♦ —

మోసగాని ముఖము ముందు గుర్తింపనా

మంచివాని ముఖము నెంచఁదగును
ముఖమె జ్ఞాననేత్రమునకు స్థానంబయా॥వి॥ 44

—• ముక్కు •—

ముక్కు లేనివాడు ముక్కిడివాడౌను
ముక్కు సొగను దెచ్చు ముఖముకెల్ల
ముక్కులోన పొడుము నెక్కింపవలెనయా॥వి॥ 45

—* షష్టమ భాగము *—

దుస్తులు.

—• లాంగుకోటు •—

లాంగుకోటు దొడిగి తాంగుమించనియేగు
ప్లీడరయ్యా నెపుడు పిలువఁదగదు
పిలువగానె యతడు ఫీజును గోరును॥వి॥ 46

—• పార్టుకోటు •—

పార్టుకోటు నేడిపార్టుమెంటు గుమాస్త

దాఁడిగినాఁడో జూచి యడుగుడయ్య
యతని సాయమబ్బు వర్ధమాపాయికే॥వి॥ 47

—• వే స్టు కో టు •—

వేస్టుకోటులోఁద వెడలు వాఁడెవ్వఁడు
పిలువ వలదటండె పిలుచుచుండు
కంపెనీలకెల్ల ఘనుఁడీతఁడే జంటు॥వి॥ 48

—• ష ర్టు •—

షర్టులోఁద నేను చాకలి వీరాయ
పిలచి మాటలాడ తెలిసెనహహా
క్రొత్త షర్టు నాది కూర్మిదాఁడఁగె వాఁడు॥వి॥ 49

—• బ ని య ను •—

క్రొత్తబనియనొకటి కోర్కెమైఁదాఁడగంగ
పఱ్రిమంచు దినిగ పాపమకట
బనియనొకటి లేక మనలేరె మనవారు॥వి॥ 50

—• గూ డ క ట్టు •—

గోచి పెట్టుకొనుచు గూడకట్టును గట్ట

నరవవారు మిగుల నరదగాండు)
గోచి లేక(గట్టుకొనువారు కొందఱు॥వి॥ 51

—• బి ళ్ళ గో చి •—

బిళ్ళగోచి పెట్ట పెద్దవాడనుకొంటి
చుట్ట గాల్చునితడు షోకుగాను
చంకనున్న గీత చదివినాడో లేదో॥వి॥ 52

—• నెక్కుటై, సాక్సుబూట్సు •—

నెక్కుటై ధరించి నిలువుటద్దముఁజూచి
సాక్సుబూట్సు వేయుసాగినాడు
చలవ మడత షోకు చదువు నంద్యాలకేల॥వి॥ 53

—• హాట్ •—

హాటుబూట్సు వేసి యూరుదెంచు దొరగాతి
కై సలాముజేయు వానఁజూడ
నల్లమొగముగు వడి నవ్వ నారుదెంచె॥వి॥ 54

—◆ గ రి టె కా డ ◆—

గరిటెకాడపూర కరకరగ వేగించు
నష్టవచ్చుపిల్లి నణుగకొట్టు
వంటకాకముందు వచ్చునుగనికొట్టు ॥వి॥ ౬౨

—◆ వి స న క ర్ర ◆—

చెమటపోయునపుడు చేజిక్కి వేధించి
పడతికొట్టినదియు భీతియుపడక
వీపుగోకుగానగ విసనకర్రయె చాలు ॥వి॥ ౬౩

—◆ అష్టమభాగము ◆—

ఆ ప్త బం ధు వు లు

—◆ చ వ తి త ల్లి ◆—

చవతితల్లిపోరు చవతిప్రియాణంబు
కవలతల్లి కాన్పు బవలునిదుర
విరసముగునెకాని సరసంబుగాదయా ॥వి॥ ౬౪

—• బా వ మ ఱ ది •—

కాలిలోనిముల్లు కంటిలోనినలుసు
కడుపులోనిశూల కలసియొక్క
టైన బావమఱఁదియైయిల్లె నిచ్చట ॥వి॥ ౬౫

—• అ త్త •—

నవ్వుచున్నవేళ పువ్వులజల్లుచు
మాటవిననియెడల మండిపడుచు
పిల్లనింటనుంచ వేడున త్తగనండి ॥వి॥ ౬౬

—• కో డ లు •—

మనసుబుట్టుభ ర్త మాటాడవలెనంచు
న త్తజూచునంచు నణగియుండు
కోడలుగనుకోపమూడుబిడ్డలమీద ॥వి॥ ౬7

—• భా ర్య •—

వ్యాధిపీడచేత బాధింపబడునాడు
చేతకాసులేక చిక్కునాడు
భార్యకోరివచ్చు భ్రిష్టుండుసైతము ॥వి॥ ౬౮

వెండిచెంబుతోడ వెండిపళ్లెముతోడ
క్రొత్తబట్టతోడ వత్తితోడ
మురియుచుంటభార్య మరచునల్లుండహా ॥వి॥ ౭౯

— మునలమ్మ —

కొడుకుమంచివాఁడు కోడలుచెడ్డది
మనమరాండ్రికడును ధనముగొంత
వంటచేసిపెట్టు నింటిలోముసలమ్మ ॥వి॥ ౮౦

— ఆడుబిడ్డ —

పెండ్లికట్నములను వేమారు చెప్పచూ
పెండ్లికొరకుదీక్ష బట్టియుండు
నాడుబిడ్డయన్న నధికారమెక్కువ ॥వి॥ ౮౧

— తోడికోడలు —

ఆడుబిడ్డయెపుడొ యరుదెంచునేగాని
తోడికోడలమ్మ కూడనుండి
బావగారియెదుట లావునేరము సెప్ప ॥వి॥ ౮౨

—♦ నవమభాగము ♦—

చుట్టములు

—♦ ఆలివంకవారు ♦—

పిల్లనిచ్చినాము పిండంబుగతిలేదె
యుల్లుపింటననుచు నరుగుదెంచు
నాలివంకవారి యధికారమొకరీతి ॥వి॥ ౨౩

—♦ తల్లివంకవారు ♦—

అమ్మనీమమొకొ, యయ్య డబ్బిచ్చినా
యనుచు హెచ్చరించు చనవుగాను
తల్లివంకవారు దయజూపుటొకరీతి ॥వి॥ ౨౪

—♦ తండ్రివంకవారు ♦—

పొలము లేమిగలవు భూములు పండునా
రొఖ్ఖ మెంత సిరి వ రాఢిజెప్ప
వలయుననెడితండ్రివంక వారొకరీతి ॥వి॥ ౨౫

—• వి య్యా ల వా రు •—

అల్లునాకకుమిగిలి యుండబుపోవలె
పిల్లవంటచేయు వల్లగాదు
వేరుబకుటహితము వియ్యాలవారికి ॥వి॥ ౨౧

—• జ్ఞా తు లు •—

మాటపలుకులేక మతిభోజనములేక
వైరమూనునట్టి వారుగూడ
జాతిశౌచములకు జ్ఞాతులౌటచిక్కు ॥వి॥ ౨౨

—• వా ర సు లు •—

ఏలజ్ఞాతియింట చూలాలుకలిగెరా
వారసత్వమెల్లు వచ్చుననచు
నున్నవారిచావు నెన్నువారసులేల ॥వి॥ ౨౩

—• ద త్త పు తు త్రి లు •—

ఎచటినుంచివచ్చిరీ యాస్తికై కొన
తద్దినాలుపెట్ట దలపరనచు
దాపువారితిల్లు దత్తపుతు త్రిలపాలు ॥వి॥ ౨౪

—♦ దశమభాగము ♦—

నౌ క రు లు

—♦ చా క లి ♦—

అశుభశుభములందు నరుదెంచితూమూలు
గొనెడి వేళనది గొంతుపగుల
బట్టగొనకకట్టు భడవసూమడియేలు ॥వి॥ ౨౦

—♦ మం గ లి ♦—

పంటలన్ని యెండి పాడయిపోయినా
మంగలయ్య పంట భంగపడదు
గొఱుగుకొలదికురులు పెఱుగును వీనికై ॥వి॥ ౨౧

—పా లి కా పు—

మాలవాడొకండు పాలికాపై యుండి
యింటిగుట్టు నెల్ల మంటగలుపు
యింటివారికెపుడు తంటాలు వీనివే ॥వి॥

—♦ దా సీ ది ♦—

తెల్లవారుముందె కల్లాపిజల్లుచు

వంట్లుతోము నప్పుడన్న మడిగి
యిల్లునూడ్చునప్పు డెమరాడుదాసీది ॥వి॥ ౧౩

— డవాలి జవాను —

అవసరంబుకొలఁది యజమానిపని చెప్ప
నదిమొనర్పనొరుల కాజ్ఞ చేసి
కదులకుండువాఁడు ఘనడవాలి జవాను ॥వి॥ ౧౪

— పాకీవారు —

పందులున్న యూరఁ బనిలేదు వీరికి
సమ్మెకట్టుశక్తి చాలఁగలదు
మునిసిపాలిటీల ముద్దుబిడ్డలు వీరు ॥వి॥ ౧౫

— వంటవాఁడు —

వంటశాలకెల్ల వంటవాఁడధికారి
వాఁడు లంజకంపు వంటకముల
నింటివారలెప్పు డెఱుఁగనేలేరయా ॥వి॥ ౧౬

స్నేహితులు

—• ఏకాదశభాగము •—

—• ఇరుగుపొరుగువారు •—

కోరి త్రగానువచ్చు కోడలిముచ్చటల్
చిత్తగించి గేలిసేయుకొరకు
ఇరుగుపొరుగువారు హితులౌదు రెలమితో ॥వి॥

—• నీళ్ళకావివారు •—

నీటికొరకువచ్చి నీలాటిరేవులో
యూరికబురులాడు యువతులందు
చెప్పనలవిగాని స్నేహంబు గలుగదా ॥వి॥ ౨౭

—• గుడిలోని స్నేహము •—

దేవదర్శనంబు కైవచ్చు వారిలో
నొకరిమొగమునొక్క రొకటగాంచ
దైవభక్తితోడ లావుస్నేహములబ్బు ॥వి॥ ౨౮

—◆ ఆసుపత్రి వారు ◆—

వ్యాధిగ్రస్తులందు ప్రత్యేకముగువ్యాధి
గలుగువారలొకట నిలుచునపుడు
వారియందు స్నేహభావంబు హెచ్చదే ॥వి॥ ౯౦

—◆ రైలుబండి ◆—

లోనికేగువరకు పూర్ణశత్రుత్వంబు
లోనికేగుపిదప మానువారు
రైలుబండి స్నేహమేలరాగమనింప ॥వి॥ 91

—◆ పాఠశాలవారు ◆—

పాఠశాలయందు పఠియించునప్పుడు
హెచ్చుతగ్గులేక నిచ్చకాలని
యందుస్నేహితులకే దండిభేదములబ్బు ॥వి॥ 92

—◆ బజారువారు ◆—

గాలిగొరకుతిరుగు గంటస్నేహంబొందు
గాలితోడనె యుర జాలునహహ
పాలుపోసిస్నేహజాలంబు పెంచనా ॥వి॥ 93

◆ ద్వాదశభాగము ◆

దే శ బం ధు వు లు

—◆ గాంధి ◆—

గాంధిగారువచ్చి గందరగోళంబు
దేశమంతజేసి తిరిగినారు
గాంధిజయిలుకేగ గడచెనాకోజులు ॥వి॥ 94

—◆ దాసు ◆—

దాసుగారు వచ్చి శాసన సభలకు
పోయి యెదురు నిలచి పోరుననుచు
హెచ్చరింపనదియు హితమయ్యె కొన్నాళ్లు ॥వి॥

—◆ నెహ్రూ ◆—

చాల మాటలాడి సామ్రాజ్యశాసన
సభను గెలుపుగాంచ శుభమదేమి
నెహ్రు పండితుండు నేర్పరి యన్నారు ॥వి॥ 96

— కంసాలి —

ఇచ్చు నగల తిరిగి యిచ్చినదాకను
వాని చుట్టు తిరుగవలయు గాన
కలియుగంబున నధికారి కంసాలి సుమీ॥వి॥ 105

— బాకీదారుడు —

బుజ్జగించి యప్పు పుచ్చుకొన్నాడేని
యిచ్చువాడు వానికిన్ని సార్లు
హెచ్చుభక్తి వినుసొ యొనరు సలాములు॥వి॥ 106

—* చతుర్దశభాగము *—

అక్షేపములు.

—* శకటరేఫ *—

శకటరేఫ నీకు శతకోటి దండాలు
వ్రాతలందు వచ్చి బాధలిడకు
వలయునేని పొమ్ము పండితాళిని జేరు॥వి॥ 107

—* అరసున్న *—

వ్రాత చేయగాని పలుకరించరె వారు
వద్దు పొమ్మని నను సద్దుగానక
తిరిగి వచ్చితివిట పొరబాటులను చేసి॥వి॥ 108

ఉపశాంతి

—:o:—

ఏరి మనము నొవ్వ కోరివ్రాయగలేదు
కోపగింపవలదు గొణగవలదు
చదువువారికెల్ల పదివేలదండాలు ॥వి॥

వలదు నవ్వమీకు వలదు కోపంబును
వలదు తప్పులరయ వలదు దిద్ద
వినకర్త్రి కతక మనలు హాస్యంబరయా ॥వి॥

సమాప్తి

—:o:—

నాల్గుఘడియలేని నలుగురు నవ్వంగ
చాలునంచు మేము లీలవ్రాయ
కతకమమ్యామీరు చదివిక్షమింపుడీ ॥వి॥

హరి బ్రహ్మేశ్వరులు.

గుండు అచ్చమాంబ గారి గ్రంథములు.

శ్రీ కాళహస్తీశ్వర కల్యాణోత్సవము	0 4 0
శ్రీ విక్టోరియా మహారాజ్ఞీ చరిత్రము	1 0 0
శ్యమంతకమణి హారము	1 0 0
సత్కథామంజరి (మూడు సంపుటములు) సంపుటము 1కి	1 0 0
సంపెగ (మూడుసంపుటములు) సంపుటము 1కి	1 0 0
పూజావిధానము (పెండ్లివారలపాటలు)	0 9 0
శ్రావణ మంగళవారముల పాట	0 8 0
భారతవీరులు (లక్ష్మణుడు)	0 8 0

గుండు సూర్యఅనంత నరహరిరావు పుస్తకములు.

జరాసంధవధ నాటకము	0 8 0
కారాగృహము	0 1 0

వలయువారు గుండు శ్రీనివాస నరసింహ రామమూర్తి.

వాసుదేవసదనం,
గాంధిపేట,
గుంటూరు.

అనిరుద్ధయువలెను